



# సూర్య

www.suryaa.com


19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం11 నవంబర్ 2025


# నింగికెగిసిన ప్రజా గొంతు

## మూగబోయిన ప్రజా గొంతు.....
## పాలేరు నుంచి ప్రజా కవిగా ప్రస్థానం....
## గుండెపోటుతో అందెశ్రీ మృతి...
## స్వగ్రామం రేబర్తిలో విషాద ఛాయలు....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మూగబోయిన ప్రజా గొంతు అందెశ్రీ గుండెపోటుతో రావడంతో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చేరిన అందెశ్రీ సోమవారం ఉదయం మృతి చెందాడు. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో అందె ఎల్లమ్మ-బొడ్డయ్య దంపతులకు జులై 18-1961లో అందెశ్రీ రెండో సంతానంగా జన్మించాడు. అందెశ్రీకి అక్క రాజమ్మ, తమ్ముడు రాములు ఉన్నారు. అందెశ్రీ అసలు పేరు అందే ఎల్లయ్య, తాను చిన్నతనంలో కటిక పేదరికం అనుభవించిన అందెశ్రీ తల్లిదండ్రులు పశు వుల వద్ద పాలేరుగా చేర్చారు. గ్రామానికి



చెందిన జక్కిరెడ్డి మల్లారెడ్డి మునీరుల వద్ద అందెశ్రీ పాలేరుగా పనిచేశాడు. యజమాని పశు వులను మేపుతూ ప్రకృతి ఒడిలో అశువుగా పాటలు పాడేవాడు. అందెశ్రీ తన 18 వ ఎట నిజామాబాద్ కు వెళ్లి తాపీ మేస్త్రి గా పనిచేశాడు. తాపీ మేస్త్రి గా పనిచేస్తూనే పాటలు పాడేవాడు. అదే సమయంలో వృంగేరీ మఠానికి చెందిన స్వామి శంకర్ మహరాజ్ అందే ఎల్లయ్య గుర్తించి గొప్ప కవి అయితావని చెప్పి అందే ఎల్లయ్య గా

మిగతా 2 లో..

# అక్రమాలపై బుల్డోజర్ గర్జన....

## ప్రభుత్వ భూముల్లో కూల్చివేత...
## ప్రభుత్వ భూముల రక్షణ... అనధికార నిర్మాణాల కూల్చివేత...
## అక్రమ అక్రమణా దారులకు షాక్... కూల్చివేత చర్యలు వేగం...
## కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు... తాసిల్దార్ హెచ్చరింపు...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండల పరిధిలోని సర్వే నంబర్ 630 లో 30 గుంటల ప్రభుత్వ భూమిని గతంలోనే పార్కు కోసం కేటాయించారు. ఆ భూముల్లో రాజకీయ నాయకుల అండదండలతో పార్కుకు కేటాయించిన భూమిలో రాత్రికి రాత్రి నిర్మాణాలు చేసి అమాయకులకు కట్టబెడుతున్నారు.ఎట్టకేలకు సోమవారం తహసిల్దార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ వై.వెంకటేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన, భూములను విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి నిర్మాణాలు చేస్తే, ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు అని ఆయన హెచ్చరించారు. త్వరలోనే ప్రభుత్వ

మిగతా 2 లో..

# రైతులకు ఇబ్బందులు లేకుండా పంటల కొనుగోళ్ల నిర్వహణ



7 లో..

# ఉన్నత పాఠశాల టాయిలెట్స్ ప్రారంభం



**అందోల్ మేజర్ న్యూస్:**

బాలుర ఉన్నత పాఠశాల జోగిపేటలో విద్యార్థుల సౌకర్యార్థం డిఎల్ఎఫ్ టి నిధులతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లు, మూత్రశాలలను నేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యన్.నరేష్ కుమార్ ప్రారంభించారు. విద్యార్థులకు టాయిలెట్స్ నిర్మాణ విషయమై గౌరవ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారికి

మిగతా 2 లో..

# ప్రజా కవి అందెశ్రీ కి జగ్గారెడ్డి నివాళులు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ప్రజాకవి, రచయిత అందెశ్రీ హఠాన్మరణం బాధాకరం. 2004 సంగారెడ్డి



ధూంధాంతో ఆయన పాటతో నాకు పరిచయమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో అందేశ్రీ పాటలు ప్రజలను చైతన్య పరిచాయి. తెలంగాణ గడ్డపై ప్రజాకవి అందశ్రీ పేరు ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ఎవరు మర్చిపోలేం. తెలంగాణ ఉద్యమ ంలో

మిగతా 2 లో..

సూర్య
మంగళవారం11 నవంబర్ 2025

# నింగికెగిసిన ప్రజా గొంతు





(మొదటి పేజీ తరువాయి..)

ఉన్న పేరును అందెశ్రీగా మార్చారు. అందెశ్రీ చేర్యాల మండలంలోని బండపల్లి కి చెందిన మల్లమ్మను వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు కూతుళ్లు కుమారుడు ఉన్నారు. అందెశ్రీకి రేబర్తి గ్రామానికి విడదీయని అనుబంధం ఉంది. ప్రజా కవిగా గొప్ప పేరు సంపాదించినప్పటికీ అందెశ్రీ తన గ్రామం గురించి మాత్రమే ఆలోచించేవాడు. సుమారు 25 ఏళ్ల క్రితం తన గ్రామంలో జరుగుతున్న బీరప్ప పండుగ కోసం వచ్చిన సమయంలో అందే శ్రీ సూడ సక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి అంటూ తన ఊరు గొప్పతనం తో పాటు కులవృత్తుల వైభవాన్ని చాటేలా పాటను రాయడం జరిగింది. గ్రామంలోని పాఠశాలను పలుమార్లు సందర్శించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అందెశ్రీ ఇటీవల పాఠశాలను సందర్శించి పాఠశాల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. స్వతగా తాపీ మేస్త్రి అయినటువంటి అందెశ్రీ స్వయంగా గ్రామంలో ఓ ఇంటిని నిర్మించుకున్నాడు. దీనికి తోడు గతంలో ప్రభుత్వం 500 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వడం జరిగింది. అందెశ్రీ ఇటీవల గ్రామంలో తాను కొనుగోలు చేసిన మూడు ఎకరాల 30 గుంటల భూమిలో వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకొని శేష జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నట్లు తన మిత్రులు తెలిపారు. అందెశ్రీ ఫౌండేషన్ వారు దాశరథి సాహిత్య పురస్కారం, డా, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ అవార్డు, 2024 దాశరథి కృష్ణమాచార్య సాహితి పురస్కారాలతో పాటు లోక్ నాయక్ పురస్కారం అందుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది అవార్డును అందుకున్నారు. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని ఫిబ్రవరి 4న 2024న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గీతంగా గుర్తించింది. అందెశ్రీ మృతితో ఆయన స్వగ్రామమైన మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉదయం అందెశ్రీ మరణ వార్త వినగానే అందెశ్రీ బంధువులు స్నేహితులు కన్నీరు మున్నీరు గా విలపించారు. అందెశ్రీ తో ఉన్న జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అందెశ్రీ సొంతగా నిర్మించుకున్న ఇంటి వద్దకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అందెశ్రీ మృతదేహాన్ని గ్రామానికి తీసుకు వస్తే బాగుంటుందని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. అందెశ్రీ గతంలో తన మిత్రుల వద్ద తాను మృతి చెందితే తన శవాన్ని ఈమాటిలోనే కలపాలని చెప్పేవాడని గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. అందెశ్రీ మృతికి సంతాపంగా గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అదేవిధంగా సమీప గ్రామాలలో అందెశ్రీ కి ఘనంగా నివాళులు అర్పించారు





## అక్రమాలపై బుల్డోజర్ గర్జన...

(మొదటి పేజీ తరువాయి..)

భూములను గుర్తించి భూముల రక్షణ కొరకు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కూల్చేతలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాల టాయిలెట్స్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

విన్నవించగానే త్వరితగతిన ప్రారంభించుటకు నిధులు మంజూరీ గావించినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న గౌరవ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో ప్రధాన సమస్యగా ఉన్న టాయిలెట్స్ నిర్మాణం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వీటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ సంరక్షించుకోవాలని కోరారు. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డు కౌన్సిలర్ యస్.సురేందర్ గౌడ్, డాకూరి శంకర్ లు కూడ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా టాయిలెట్స్ ప్రారంభ కార్యక్రమానికి మార్క్ ఫెడ్ డైరెక్టర్ శేరి జనార్ధన్ రెడ్డి, మాజీ అందోలు–జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడం మల్లయ్య, మాజీ ఎంపిటిసి డాకూరి వెంకటేశం, మాజీ వార్డు కౌన్సిలర్లు యస్.సురేందర్ గౌడ్, డాకూరి శంకర్, ఆకుల సత్యనారాయణ (చిట్టి బాబు), ప్రవీణ్ కుమార్, చందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, ఖాలిద్, నాయకులు డాకూరి శ్రీనివాస్, గుర్రం కృష్ణ, అనిల్, ఉల్వాల రాజు, ఫారూక్ అలీ, నజీర్, చోటూ, అడ్డూ, పాఠశాల ఉపాధ్యాయులు ఎ.మాణయ్య, యస్.నరోత్తం కుమార్, మంజ్యానాయక్, జి.అనిల్‌కుమార్, త్రినాధ్ రావు, వెంకటేశం,రమేష్ కుమార్, చంద్రశేఖర్, రాములు, వి.బి.శ్రీనివాస్, హన్మంత్ రాజ్, రజనీకాంత్, అమృత, రేణుక, సరిత, నిరీక్షణ, మంజుల, సరితాకుమారి గారలు పాల్గొన్నారు.

## ప్రజా కవి అందెశ్రీ కి జగ్గారెడ్డి నివాళులు


(మొదటి పేజీ తరువాయి..)

ఆయన పాటలది ప్రధాన పాత్ర. ఆయన మరణం తెలంగాణ ప్రజలకి తీరనిలోటు. ఆయన మరణించినా అందెశ్రీ పాట కి మరణం లేదు. తనని పాట ఎప్పటికీ సజీవం గానే ఉంచుతుంది. అందెశ్రీ పాట వింటే పాటలో లోనమయిపోతం. సమాజం గురించి మనిషి గురించి మనుషులు ఎలా వుండాలనే దానిపై అందెశ్రీ పాటలు మనలో చైతన్యం కలిగిస్తాయి. ఆయన ఆత్మకుశాంతి కలగాలని ప్రార్థిస్తు ఆయనకు నివాళులు.. అందెశ్రీ కుటుంబ సభ్యులకు జగ్గారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# వీధి కుక్కల నియంత్రణకు సహకరించాలి

## బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ సూచించారు.వీధి కుక్కలకు ఆహారం వేయకుండా, ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. ఆహారం కోసం గుంపులుగా వచ్చే అవకాశం ఉందని పసికట్టాలన్నారు. వీధి కుక్కలు దాడి చేస్తే వెంటనే 15 నిమిషాల పాటు సబ్బుతో కడగాలని ఆ తర్వాత వైద్యుడిని సంప్రదించి యాంటీ రేపిస్ వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. డాక్టర్ సలహా మేరకు డోసులను పూర్తి చేయాలన్నారు. కుక్కలతో ఎలా సురక్షితంగా ఉండాలో వాటిని తాకకూడదని పిల్లలకు తెలపాలన్నారు. వీధి కుక్కల నియంత్రణకు ఏబీసీ కార్యక్రమాలను అమలు చేస్తుండడం జరుగుతుందన్నారు. మనుషులకు, వీధి కుక్కలకు రేబిస్ వ్యాధి నియంత్రణలో భాగంగా వాక్సినేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. వీధి కుక్కల సమస్య పరిష్కారానికి ఏబీసీ శస్త్రసికిత్సలు ఏ ఆర్ వి వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించేలా ప్రజల్లో అవగాహన ఉండాలన్నారు. గత మూడు నెలల నుంచి బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 190 కుక్కలకు ఏబీసీ సెంటర్కు తరలించి వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. వీధి కుక్కల నియంత్రణలో మున్సిపల్ ప్రజల సహకారం ఉండాలన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం




**కొండాపూర్**
మండలంలోని మల్కాపూర్ సహకార సంఘంలో ఖరీఫ్ పంట వరి కొనుగోలు కేంద్రాన్ని అధ్యక్షుడు ఆకుల పవన్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈఓ మధుకర్ రెడ్డి. వ్యవసాయ అధికారి వయోలా, సొసైటీ డైరెక్టర్లు వీరేశం, పట్నం సురేష్, దప్పుఅనంతయ్య, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, రాములు, మాజీ ఎంపీటీసీలు విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ . రైతులు దేవయ్య, ఎల్లయ్య, మౌలానా, యాదగిరి, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్ సత్యనారాయణ, శ్రీశైలం, అనిల్ లక్ష్మీకాంత్ రెడ్డి దప్పు రాజు మోహన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్ . తకం , మద్దతు ధర పూర్తిగా లభించడానికి రైతులు దళారుల చెంతకు వెళ్లకుండా నేరుగా సొసైటీ వద్దే వడ్లు అమ్మాలని సూచించారు.సొసైటీ చైర్మన్ పవన్ మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, సన్నవరిబియ్యానికి బోనస్, రైతుభరోసా వంటి పథకాల ద్వారా రైతులకు పెద్ద సహాయం అందిస్తోంది. ఈ లాభాలు రైతులకు చేరాలంటే సొసైటీల వద్దే వడ్లు అమ్మి పారదర్శక విధానాన్ని ప్రోత్సహించాలి" అని తెలిపారు.ల

# ప్రాథమిక ఉన్నత పాఠశాల తనిఖీ

**కొండాపూర్ మేజర్ న్యూస్**
కొండాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను తహసిల్దార్ అశోక్, ఎంఈఓ దశరథ్ కలిసి సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో



మాట్లాడుతూ క్లాసుల్లో బోధన ఎలా జరుగుతోందో, ఉపాధ్యాయులు స్టడీ మెటీరియల్ సహా సమగ్రమంగా బోధిస్తున్నారా అనే విషయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలో అందిస్తున్న విద్యా ప్రమాణాలు, సౌకర్యాలపై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతమైన, నాణ్యమైన విద్యను అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# "నా ఆస్తి నా మనుమరాళ్లకే... కలెక్టర్ అమ్మ స్పందించండి"



**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**
"నా వయస్సు 82 ఏళ్లు... ఇక న్యాయం కావాలి అమ్మా" అంటూ కలెక్టర్‌ను ఆశ్రయించింది వృద్ధురాలు కె. సత్యవతి. ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన సత్యవతి తెలిపిన వివరాల ప్రకారం ు భర్త వెంకటేశం (రిటైర్డ్ హెడ్మాస్టర్) మరణించిన తర్వాత చిన్న కొడుకు గోవింద్ బాబాచారి కుటుంబం తల్లిని చూసుకుంటోందని, కరోనా సమయంలో కూడా ఆమె చికిత్సకు రూ.65 లక్షలు ఖర్చు చేశారని చెప్పింది. తన భర్త కట్టించిన ఇల్లు మనుమరాళ్లకే ఇవ్వాలని గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయగా, పెద్ద కొడుకు, వార్డు కౌన్సిలర్ భర్త జి.వి. శ్రీనివాస్ ప్రభావంతో మొటేషన్ రద్దు చేశారని ఆరోపించింది."అమ్మా కలెక్టర్ , దయచేసి నా ఇల్లు నా మనుమరాళ్ల పేరుతో మళ్లీ మొటేషన్ చేయించండి. ప్రశాంతంగా జీవించాలనుకుంటున్నా" అని వృద్ధురాలు విజ్ఞప్తి చేసింది.

# శివ దర్శనం బిల్వ పూజ నిర్వహించిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు మేజర్ న్యూస్**



ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన లక్ష బిల్వార్చన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. శివయ్య కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# భూములు కోల్పోతే బతుకుదెరువు లేదు రైతులు

## పారిశ్రామిక పార్క్ భూసేకరణపై గ్రామసభ

## ఎకరానికి కోటి నష్టపరిహారం,

## 200 గజాల ప్లాట్ రైతుల డిమాండ్



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని మునిదేవునిపల్లి పల్లి గ్రామ రెవెన్యూ శివారు సర్వే నంబర్ 92లోని ప్రభుత్వ అసైన్మెంట్ భూమి 293 ఎకరాలు 17 గుంటలపై టీజీఐఐసి పారిశ్రామిక పార్క్ ఏర్పాటు కోసం భూసేకరణ జరుగుతున్న నేపథ్యంలో గ్రామసభ నిర్వహించారు. ఆర్డీవో రాజేందర్, తహసిల్దార్ అశోక్, టీజీఐఐసి అధికారి శ్రీనివాస్ సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.గ్రామసభలో పాల్గొన్న అసైన్డ్ రైతులు 14 మంది అధికారులకు తమ బాధలను వివరించారు. భూభారతి, పట్టాదారు పాస్‌పుస్తకాలు లేకపోవడం, డిజిటల్ సంతకాల్లో సమస్యలు, ఇతర గ్రామాలకు చెందిన అసైన్దారుల పేర్లు రావడం వంటి అంశాల వల్ల నిజమైన రైతులు నష్టపోవచ్చని వారు ఆందోళన వ్యక్తం చేశారు. “తాతల కాలం నుండి సాగు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాం%ొ% ఈ భూములు లేకపోతే మా బతుకుదెరువు ఆగిపోతుంది” అని రైతులు గళమెత్తారు. “ఎకరానికి కోటి నుండి రెండు కోట్ల వరకు నష్టపరిహారం ప్రతి రైతుకు 200 గజాల ప్లాట్ భూసేకరణ తప్పనిసరి అయితే, ప్రతి రైతుకు 200 గజాల లేఔట్ ప్లాట్ కేటాయించాలని, పారిశ్రామిక వాడలో ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం కల్పించాలని రైతులు స్పష్టంగా డిమాండ్ చేశారు.అధికారులు తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటే భూసేకరణకు ఎలాంటి అభ్యంతరాలు లేవని రైతులు ఏకస్వరంతో తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, మల్లారెడ్డి. పాండురంగారెడ్డి కృష్ణ రామచంద్రయ్య మల్లేశం విట్టల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి యాదయ్య రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కష్టపడి పండించిన పంటను

# దళారులకు అప్పగించొద్దు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

,సంగారెడ్డి మండలం వాన కాలం వడ్ల కొనుగోలు కేంద్రాలను టిజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు,ప్రతి రైతు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు,కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అప్పగించొద్దని,తెలంగాణ ప్రభుత్వం వడ్లకు మద్దతు ధర ఇస్తుందని,ఏ గ్రేడ్ 2389, సాధారణ రకం గ్రేడ్ 2369, సన్నవడ్లకు 2389 బోనస్ 500, మొత్తం 2889 గా ఇస్తుంది,కావున ప్రతి ఒక్క రైతు వడ్ల కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని వారు అన్నారు,బోనస్ కు కావలసిన పత్రాలు, కొత్త పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డ్ ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్,ప్రభాకర్ రెడ్డి,తాళ్లపల్లి మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ హషం,లక్ష్మారెడ్డి, ప్రభుత్వ అధికారులతో పాటు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## అందేశ్రీ మరణం పట్ల ఎమ్మెల్యే సంతాపం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ గారి అకాల మరణం బాధాకరం అని ఎమ్మెల్యే తెలిపారు. అయన మరణం ప్రాంత ప్రజలకు, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అభిప్రాయపడ్డారు... చింత ప్రభాకర్ తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అందె శ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి, రాష్ట్రానికి తీరని లోటని అన్నారు అయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తునట్లు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు.

## శంభుని కుంట రక్షణ కోసం

## సిపిఎం నేతల వినతి..

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని శంభునికుంట పరిరక్షణ కోసం సోమవారం సిపిఎం నాయకులు కలెక్టర్ ను ఇరిగేషన్ అధికారులను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ... కుంట పరిసరాల్లో అక్రమ అక్రమనలు తొలగించాలంటూ డిమాండ్..పునరుద్ధరణ పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఆయన కోరారు. కుంట శుభ్రపరచడం కట్టలు బలోపేతం వంటి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.కుంటను ప్రజా సంపదగా భావించి పరిరక్షించాలంటూ ఆయన అన్నారు. నిత్యం ప్లాస్టిక్ కవర్లు ఇతర చెత్త సామాగ్రి శంభునికుంటలో వేయడంతో పూర్తిగా కుంట ధ్వంసం అవుతుంది.రోడ్డుపై వెళ్లేవారు ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి నెలకొంటుంది. నిత్యం బీరంగూడ టు కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న శంభునికుంట వ్యర్థాలతో నిండి ఘాటైన వాసనలు వెదజల్లుతున్నవి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని కుంట పునరుద్ధరణ చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల తనిఖీ

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల కేంద్రంలో రేషన్ షాపులను తహసిల్దార్ అశోక్ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రతిరోజు ఉదయం నిర్ణీత సమయానికి రేషన్ షాపులు తెరచి లబ్ధిదారులకు సరుకులను సమయానికి అందజేయాలని డీలర్లను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం, పారదర్శకంగా లబ్ధిదారులకు చేరేలా చూడాలని సూచించారు. రేషన్ కార్డ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు అప్లై చేసుకోవాలని ఇప్పటికే రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ జరుగుతోందని తహసిల్దార్ తెలిపారు.



# అందెశ్రీ అందరివాడు

## -హుస్నాబాద్ లో ఘన నివాళి ప్రముఖుల సంతాపం




**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :** దళిత బహుజన వాగ్గేయకారుడు అందెశ్రీ పండిత పామరులందరినీ తన పాటలతో అలరించాడని, తను నిజమైన ప్రజా కళాకారుడని ప్రముఖులు కొనియాడారు. ప్రసిద్ధ కవి అందెశ్రీ హఠాత్ మరణానికి చింతిస్తూ సోమవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జేఏసీ, జన జాగృతి కళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నసిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ అందెశ్రీ మరణం తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటు అన్నారు. అక్షర జ్ఞానం లేకుండా తన అపారమేధస్సుతో సామాజిక చైతన్యాన్ని కలిగించే పాటలను అందించాడని గుర్తు చేశారు.సింగిల్ విండో ఛైర్మన్ బోలిశెట్టి శివయ్య మాట్లాడుతూ తన పాటలతో అంతరించిపోతున్న మానవతా విలువలను కాపాడాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందెశ్రీని సముచితంగా గౌరవించిందని తెలిపారు. జేఏసి హుస్నాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ ప్రజా కవి, ప్రకృతి కవి అందేశ్రీ అని,తన కవిత్వం లో మట్టి వాసనలతో కూడిన శ్రమైక జీవన సౌందర్యం ఉంటుందని అన్నారు. ఉన్నత చదువులు చదవకపోయినా సాహితి లోకంలో అక్షర ఆయుధం గా నిలిచిన సాహితి శిఖరం అందే శ్రీ అని అన్నారు. మానవత్వం కరువైన ఈ రోజుల్లో మానవత్వాన్ని మించినది లేదని యువత కు పిలుపు నిచ్చారు.మాజీ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ మనిషిలో ఘనీభవించిన మానవీయ కోణాన్ని అందెశ్రీ స్పృశించాడని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనజాగృతి అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్, నాయకులు కోహెడ కొమురయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ, వలువోజు రవీందర్, ముడికె మల్లయ్య,ఎండి హసన్, బీసీ ఐక్య వేదిక నాయకులు మార్క అనిల్ గౌడ్, బత్తుల చంద్రమౌళి, గడిపే బాలయ్య,బుర్ర భాగ్య, ముత్యాల సంజీవరెడ్డి, నాంపల్లి సమ్మయ్య,మెతుకు కొమురయ్య, మెతుకు లక్ష్మణ్,ఎనగందుల లక్ష్మినారాయణ, గట్టు రాములు బత్తుల రవి, వాల నవీన్, ఇజ్జగిరి అనిల్, గట్టు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్ సేంద్రీయ పద్ధతిలో పండిస్తున్న వరి పంటను సందర్శించారు. సేంద్రీయ వరి పంటను పండిస్తున్న రైతులను అభినందించారు. మండల స్థాయిలో వాట్సప్ యాప్ గ్రూప్ ను తయారు చేసి సూచనలు సలహాలు ఇస్తూ మరి కొంత మంది రైతులను ఈ పద్ధతి లో వరి పండించే విధంగా ప్రోత్సహించాలన్నారు. అనం తరం వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నాణ్యతా ప్రమాణాలను పాటించి మంచి ధరను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,జిల్లా సాంకేతిక అధికారియాదగిరి,పాక్స్ కల్వకుంట సీఈవో భూపాల్ రెడ్డి, ఆపరేటర్ రమేష్, రైతులు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్,రామచంద్ర రెడ్డి, మాధవ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక మేజర్ న్యూస్...**



మండల కేంద్రంలోని మండల విద్యా కార్యాలయంలో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నాచారం వెంకయ్య కుటుంబానికి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు శ్రీనివాస్ రెడ్డి తో పాటు మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలసి మృతుని కుటుంబానికి 61, 500 రూపాయలు 25 కిలోల బియ్యం అందజేశారు వెంకయ్య గత 20 సంవత్సరాల నుండి మండల విద్యా కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తూ వెంకయ్య గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూఈనెల ఆరవ తేదీన మృతి చెందడంతో ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు

## బస్టాండులో గుర్తుతెలియని శవం

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో సోమవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో రేపు జరగే ప్రకృతి వైద్య శిబిరానికి హాజరుకావాలని ఎస్ఐ రాజేష్‌ను ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. రామాయంపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వందకు పైగా ఆరోగ్య సమస్యలు ఉన్నటువంటి వారికి ప్రకృతి వైద్య శిబిరం ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు.ఈ చక్కటి అవకాశాన్ని నిజాంపేట మండల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట లయన్స్ క్లబ్ కోశాధికారి జీడి తిరుపతి గౌడ్, కార్యదర్శి జిపి స్వామి,ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు వినయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్,బట్ట మహేష్ నాగరాజు, వినయ్, లు ఉన్నారు.

## చలి పంజా

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల వ్యాప్తంగా గత రెండు రోజులకు నుండి చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు చలికి వణికి పోతున్నారు. ఈ చలి తీవ్రత నుండి కాపాడుకునేందుకు మరికొందరు మంటలు కాస్తున్నారు. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవడంతో చలి తీవ్రత బాగా ఉంటుందన్నారు. ఈ చలికి చిన్న పిల్లలు వృద్దులు జాగ్రత్తగా ఉండాలని బయటకు వెళ్లే సమయంలో తప్పకుండా స్వెటర్ లు ధరించాలని తప్పకుండా ఆరోగ్యరీత్యజాగ్రత్తలు చేపట్టాలని వైద్యులు సూచిస్తున్నారు.

# మనిషిని పలవరించిన మనీషి అందెశ్రీ

**కె. శ్రీనివాసాచారి, సామాజిక కార్యకర్త**

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తెలంగాణ మట్టిలో పుట్టి, తన మాటతో మట్టి మనిషిని పలవరించిన ఆ గొప్ప మనీషి అందెశ్రీ ఇక లేరన్న వార్త హృదయాన్ని కలచివేస్తోంది. ఆయన చనిపోవడం యావత్ తెలంగాణకు విచారకరం. అందెశ్రీ అనగానే మనకు గుర్తొచ్చేది ఒక హృదయమున్న కవి, సామాజిక చైతన్యానికి శబ్దరూపం ఇచ్చిన గాయకుడు, తెలంగాణ ఉనికిని పాటలలో పునరుద్ధరించిన ప్రేరక శక్తి.తెలంగాణ ఉద్యమం యొక్క మానసిక మర్మాన్ని, మనసుని కదిలించే శబ్దాలను అందించిన ఆ మానవవాది కవి మనమధ్య లేకపోవడం తెలుగు ప్రపంచానికి తిరిగిరాని లోటు."మాయమైపోతున్నడమ్మా మనిషన్న వాడు" అంటూ మనిషి విలువ తగ్గిపోతున్న సమాజానికి అద్దం పట్టిన ఆ పాదం కేవలం పాట కాదు ు అది మన సమకాలీన మనుగడకు అక్షర ఘోష. ఆయన కవిత్వం తెలంగాణ ధూళిలో పుడమి సువాసనను నింపింది, దోపిడీకి గురైన తెలంగాణ ముక్కు సూటితనాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది.తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పాత్ర: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఒక రాజకీయ గమనమే కాదు, ఒక సాంస్కృతిక పునరుద్ధానం కూడా. అందెశ్రీ ఆ సాంస్కృతిక పునరుద్ధానానికి శబ్దస్వరూపం. ఆయన పాటలు వేదికలపై మాత్రమే కాకుండా, వీధుల్లో, గుడిసెల్లో, విద్యార్థి ర్యాలీల్లో, రైతు దళాల్లో, ప్రతి గుండెలో పులకరింపును నింపాయి. తెలంగాణ మట్టి మనిషికి విశ్వాసం కలిగించారాయన". ఉద్యమం ఎంత కఠినమైన దశలోనైనా, అందెశ్రీ పాట ఒక బలమే అయింది.ఆయన రాసిన పదాలు కేవలం భావోద్వేగాలు కాదు, అవి చరిత్ర మలిచిన గీతాలు. ఆయన ప్రతీ పాటలో మనిషి మానవత్వం కోల్పోతున్న తీరే కనబడుతుంది. పాటలోని ప్రతి పాదం మనిషి విలువల నాశనాన్ని ప్రశ్నిస్తుంది.

మానవతా విలువలకు మద్దతు ఇచ్చిన కవి: అందెశ్రీ ఎప్పుడూ పక్షపాతం లేని మానవవాది. ఆయనకు వర్గం, కులం, మతం అనే గీతలు లేకుండా మానవత్వమే ప్రధానమైంది. సమాజంలో సత్యం, న్యాయం, ప్రేమ, సమానత్వం అనే విలువలు నిలవాలంటే మనిషి తనలోని మనిషిని మేల్కొల్పాలని ఆయన పదాలు నేర్పించాయి. ఆయన రాసిన ప్రతీ పాటలో మనిషి కేంద్రబిందువుగా నిలుస్తాడు. బాధలో ఉన్నా, పోరాడుతున్నా, ఆశతో ఉన్నా. అందుకే ఆయన పదాలకు ఎప్పటికీ మరణం లేదు.తెలంగాణ భూమి, భాష, బతుకుబండి ఇవన్నీ ఆయన కవిత్వంలో కలిసిపోయి ఒక సజీవ చరిత్రగా మారాయి. కవిత్వం అంటే మానవతా విలువల పునరుత్పత్తి అనే భావనను అందెశ్రీ మనకు అందించారు.అందెశ్రీ వ్యక్తిత్వం: ఆయన మాటల్లో కరుకుదనం, ఆలోచనల్లో మృదుత్వం ఉంటుంది. ఏ విషయం పైన అయినా ఆయన స్పష్టతతో మాట్లాడేవారు. రాజకీయాలకు అతీతంగా ఉంటూనే ఆయన రాజకీయాన్ని ప్రభావితం చేశారు. తెలంగాణ లో లోకగీతాల సంప్రదాయాన్ని ఆధునిక భావవ్యక్తీకరణతో కలిపి, ఆయన పాటలకు ఆత్మ ఇచ్చారు.కవి అందెశ్రీ కేవలం తెలంగాణ కవి మాత్రమే కాదు, ఆయన ఆలోచనలు మానవతా ప్రపంచానికి సంబంధించినవి. సమాజంలో మనిషి క్రమంగా యంత్రంలా మారిపోతున్న సందర్భంలో, ఆయన పాట మనిషిని మళ్ళీ మనిషిగా గుర్తు చేసింది. ఆయనది మానవవాద కవిత్వ సారము. అది ఒక ఆర్తి, ఒక హెచ్చరిక, ఒక ఆవేశం. మన విలువలు కరిగిపోతున్నాయనే ఆయన ఆందోళన. మనిషి తనలోని మనసుని కోల్పోయి కుల మనిషిగా, మత మనిషిగా, పార్టీ మనిషిగా మారాడని బాధపడ్డాడు.

స్మృతిగా, స్ఫూర్తిగా అందెశ్రీ:

అందెశ్రీ చనిపోయినా ఆయన మాటలు చావవు. ఆయన కవిత్వం తెలంగాణ గుండె చప్పుడు లాంటిది. తన కవిత్వంతో మనసుని కదిలించిన, మానవత్వాన్ని మేల్కొల్పిన, తెలంగాణ స్ఫూర్తిని నిలబెట్టిన ఆ మనీషి మన మధ్య నుండి వెళ్లిపోయారు. కానీ ఆయన సృష్టించిన పదాలు, పాటలు మనలో శాశ్వతంగా ఉండిపోతాయి. ఆయనకు నివాళి.



# లింగంపల్లి గురుకుల పాఠశాలలో.. ప్రారంభమైన స్కౌట్స్ , గైడ్స్ శిక్షణ తరగతులు




**మునిపల్లి మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని లింగంపల్లి గురుకుల పాఠశాలలో జరుగుతున్న స్కౌట్స్, గైడ్స్ శిక్షణ తరగతులు సోమవారం నాడు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కౌట్స్ , గైడ్స్ తెలంగాణ రాష్ట్ర కమిషనర్ మోహన్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్‌లో యువతకు క్రమశిక్షణ, సామాజిక సేవ, వ్యక్తిత్వ వికాసం కోసం ఉద్దేశించి స్కౌటింగ్ 1909లో, గైడింగ్ 1911లో ఇండియాలో స్థాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంరాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి గురుకుల సొసైటీ పాఠశాల, కళాశాల ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఈ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కలిసి మెలసి ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ఈ శిక్షణలో సంగారెడ్డి జిల్లా లోని 45 ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలలకు సంబంధించి ఉపాధ్యాయులు, పీఈటీలు. పీఈటీలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ ఆదేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడర్ ట్రైనింగ్ గైడ్ భరతమాత, హిమాలయ హుడ్ బ్యాడ్జి సాల్మన్, అసిస్టెంట్ లీడర్ రవి కిరణ్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాధవరెడ్డి, ఎంఈఓ భీమ్ సింగ్, లింగంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సురభి చైతన్య, ఉపాధ్యాయులు ఆంజనేయులు, సుందర్ రావు, చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యాయులు, జిల్లాలోని పిఈటిలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.




# ఎర్ర తోటకూర తింటే ఎన్ని ప్రయోజనాలు

ఇకపోతే, ఎర్రతోట కూరలో విటమిన్ ఎ, సి, ఇ, బి, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్స్, ఫైబర్, ప్రోటీన్‌లు పుష్కలంగా ఉన్నాయి. ఎర్రతోట కూర తినడం వలన పేగు ఆరోగ్యంతో పాటు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఎర్ర తోట కూర తింటే మంచిది.ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాంటి ఆకుకూరల్లో ఎన్నో రకాలు ఉన్నాయి. పాలకూర, బచ్చలికూర, గోంగూర, చామకూర, ఉల్లికాడలు, ఆవకూర, బతువా ఇలాంటివి అనేకం ఉన్నాయి. అయితే, తోటకూరలో ఎర్రతోట కూర గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు.. కానీ, ఎర్రతోట అనేక ఆరోగ్య సమస్యలకు చెక్ పెడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వారంలో రెండు సార్లు ఎర్ర తోటకూర తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెబుతున్నారు.

# సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించిన, వట్టిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,( కొప్పుల లక్ష్మి శేశారెడ్డి)

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

రేగోడ్ మండలం ,టి లింగంపల్లిలో శ్రీ లక్ష్మీనరసింహ జిన్నింగ్ మిల్లులో సోమవారం నాడు ,సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రమును ,వట్టిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం, కొప్పుల లక్ష్మి శేశిరెడ్డి ప్రారంభించినారు. ఆత్మ కమిటీ చైర్మన్ ఎన్ కచూర్ రావు మాట్లాడుతూ! రైతులు దళారులకు పత్తి అమ్మి మోసపోకుండా, సిసిఐ కేంద్రాలలో విక్రయించి ,లాభం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మి శేశిరెడ్డి తో పాటు, వైస్ చైర్మన్ ఈశ్వరయ్య ,శేశిరెడ్డి ,కమిటీ డైరెక్టర్లు, మిల్లు నిర్వాహకులు, మార్కెట్ అధికారులు ,రైతులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా పంటల కొనుగోళ్ల నిర్వహణ

## మంత్రుల సూచనలు, కలెక్టర్ల సమీక్ష.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

సోమవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల, సహకార, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ధాన్యం సేకరణతో పాటు పత్తి, మొక్కజొన్న, సోయా చిక్కుడు కొనుగోళ్లపై సమగ్ర సమీక్ష చేపట్టారు. పత్తి కొనుగోలులో సీసీఐ కొత్త నిబంధనల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్లు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఎకరాకు 7 క్వింటాల పత్తి కొనుగోలు పరిమితిని 12 క్వింటాలకు పెంచేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. అలాగే వర్షాల కారణంగా రంగు మారిన సోయా చిక్కుడు కూడా కొనుగోలు చేయాలని కేంద్రానికి ప్రతిపాదన




పంపినట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలులో ఎకరాకు 18.5 క్వింటాల నుంచి 25 క్వింటాల వరకు పరిమితి పెరగడంతో రైతులు సంతృప్తిగా ఉన్నారని జిల్లా కలెక్టర్లు తెలిపారు. నవంబర్ నెల పంటల సేకరణకు కీలకమని, జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల సూచించారు. మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సీఎస్ రామకృష్ణారావు జిల్లాల వారీగా కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీలు, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మిల్లర్లు, కాంట్రాక్టర్లు, హమాలీల అంశాలపై ఎలాంటి ఆటంకాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రులు పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య , సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లి

# పంటల కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హెచ్చరిక

సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం, పత్తి, సోయా చిక్కుడు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్రాల్లో అవసరమైన ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీలు, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పిపిసి సెంటర్ ఇన్‌చార్జీలు ధాన్యం కొనుగోలు వివరాలు వెంటనేఆన్లైన్ నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి పంపించే ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే స్వీకరించి, ఆన్లైన్ ఎంట్రీలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన




చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతు వేదికల వద్ద కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ సమస్యలు రాకుండా ఏఈఓలను ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో సోయా చిక్కుడు 7, మొక్కజొన్న 9 కొనుగోలు సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పంటల కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్, పిడి- డిఆర్డిఓ జ్యోతి, డిఎస్ఓ బాల సరోజ, డిఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలలో దెబ్బతిన్న రోడ్ పనులు వేగవంతంగా చేపట్టాలి

**: పి . ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్.**

**జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష.**

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ పనులు ను వెంటనే




చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంత రంజిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి పరిధిలోని రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. టెండర్లు పూర్తయిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించోదన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు బిఎల్ఓ లను బిఎల్ఓ సూపర్వైజర్లను సరిగా మానిటర్ చేయకపోవడం వల్ల అనుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడం లేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఇంకా కొంతమంది బిఎల్వోలు తమ ఆన్లైన్ ఆప్ లో ఇప్పటికీ లాగిన్ కాలేదని అలాంటి సమస్యలు ఇకముందు పునరావృతం కావద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో టి ఎస్ బి పాస్ కింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాసిల్దార్ల నుండి మున్సిపల్ కమిషనర్ల నుండి కలెక్టరేట్కు వచ్చే ఫైళ్ళలో పూర్తి సమాచారంతో పంపాలనిఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ,డిఆర్ఓపద్మజ రాణి, ,సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





# మార్కెట్ కమిటీ గోడౌన్ కోసం స్థలం పరిశీలన

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల ప్రకారం రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ కోసం రాయికోడ్ మండలంలోని అల్లాపూర్ గ్రామ శివారులో 4: ఎకరాలు స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఈయొక్క స్థలాన్ని సోమవారం నాడు అధికారులతోటి సర్వే చేయించి వ్యవసాయ కమిటీ కి అప్పగించడం జరిగింది, ఇందులో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి రాయికోడ్ మండల ఆర్ ఐ శ్రీకాంత్ సర్వేయర్ మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది. గోడౌన్ స్థలాన్ని కేటాయించి అధీనపర్చినందుకు మంత్రిగారికి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ సుధాకర్ రెడ్డి మరియు పాలక మండలి. తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్, సర్వేర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్ , మరియు తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఉద్యానవన శాఖ అధికారిని, కే మౌనిక రెడ్డి.



**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం ,గ్రామం షాహెద్ నగర్ (గట్టుపల్లి) చింతాకి నరసింహారెడ్డి మరియు రుక్మిణి ఆయిల్ ఫామ్ వ్యవసాయ క్షేత్రాన్ని ఉద్యానవన శాఖ అధికారిని కే మౌనిక రెడ్డి సోమవారం పరిశీలించినారు. ఎరువులు వేసే విధానం, నీటి తడులు ఎలా ఇవ్వాలి, చీడ పీడల నివారణ, అంతర పంటలు ఎలా సాగు చేయాలి ,మొదలగు విషయాలు తెలిపినారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయిల్ ఫామ్ విస్తరణలో భాగంగా సంగారెడ్డి జిల్లాకు గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థను నియమించడం జరిగింది. ఎకరాకు 57 మొక్కలు చొప్పున 90% సబ్సిడీపై ఆయిల్ ఫామ్ చెట్లు ,మరియు డ్రిప్ పరికరాలు అందిస్తూ! నాలుగు సంవత్సరాల వరకు చెట్ల పెంపకం అంతర్ పంటల నిమిత్తం, ఎకరాకు,రూ,, 4200 రాయితీ లభిస్తుంది. దళారి వ్యవస్థ లేదు ,ప్రభుత్వం నిర్ణయించిన ధరకే గోద్రెజ్ అగ్రోటెక్ సంస్థ కొనుగోలు చేస్తుంది. ఈ పంట ఐదు సం,, నుండి దిగుబడి మొదలై ,30 సంవత్సరముల వరకు దిగుబడిని ఇస్తుంది. ఎకరాకు 8 టన్నుల నుండి పది టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఎకరాకు,రూ,, 1,50,000 నుండి 200000ల,, వరకు నికర ఆదాయం వస్తుంది. బావి ,బోరు బావి పుష్కలంగా నీరు ఉన్న రైతులు వేయాలి .ఆసక్తిగల రైతులు, మీ మండల ఎఈఓ కు ఆధార్ ,బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, భూమి పాసుబుక్ , జీరాక్స్ కాపీలు ఇచ్చి, పేరు నమోదు చేసుకున గలరని తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిని కే,మౌనిక రెడ్డి, డ్రిప్ కంపెనీ( మహేంద్ర )డి సి ఓ జైపాల్ రెడ్డి ,గుండయ్య స్వామి ,రైతులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ కేబుల్ వైర్

# దొంగిలించిన నేరస్తుల అరెస్ట్

### నేరస్తుల వద్ద కేబుల్ వైర్ అమ్ముకున్న డబ్బులు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**పుల్కల్ మేజర్ న్యూస్**

ఉమ్మడి మండల పరిధిలోని సుల్తాన్పూర్ జేఎన్టీయూ ప్రహరీ గోడ వెనకాల గల సోలార్ ప్లాంట్ నందు కేబుల్ వైర్లు దొంగిలించిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు పుల్కల్ ఎస్సై విశ్వజన్ తెలిపిన ప్రకారం 31- 10 -25 నాడు మహమ్మద్ తర్వేజ్, తండ్రి ఆబిద అలీ అసిస్టెంట్ మేనేజర్ పుల్కల్ పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేయడమైనదని తెలిపారు 30- 10- 2025 నాడు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వెనకాల సోలార్ ప్లాంట్ కు సంబంధించిన కేబుల్ వైర్ కనిపించడంతో గ్రామస్తులు టెక్నీషియన్ మరియు లైన్మెన్ లకు సమాచారం అందించారు దీనితో టెక్నీషియన్ సోలార్ ప్లాంట్ యందు వెళ్లి చూడగా 10 లైన్లకు సంబంధించి ఒక్కొక్క లైన్ లో 300 మీటర్ల పొడవు గల మొత్తం మూడు వేల మీటర్ల సింగిల్ కోర్ డిసి రాగి కేబుల్ విలువ 3,30,000 రూపాయలు గల రాగి కేబుల్ వైరు దొంగలించారని నిర్ధారించుకున్నారు ఇట్టి విషయాన్ని పుల్కల్ పోలీస్ స్టేషన్ లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు దీనిపై విచారణ జరిపిన జోగిపేట సీఐ అనిల్ కుమార్, ఎస్సై విశ్వజనులు తార్దాన్ పల్లి టోల్ ప్లాజా వద్ద ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా టాటా సూపర్ ఏసి ట్రాలీ ఆటోలో ఆటో నెంబర్ ఏపీ 29 టీసీ 0903 గల ఆటో రాత్రి సమయంలో వచ్చి వెళ్లినట్టు నిర్ధారించుకొని ఫోన్ నెంబర్ ఆధారంగా మనోహరాబాద్ లో ఒక నేరస్తుడు అంపూర్ మొగులప్పను పట్టుకోవడం జరిగింది అతన్ని విచారించగా మిగిలిన వారు మధ్యప్రదేశ్ కు చెందిన వారి గా విచారణలో తేలినది అని చెప్పారు వారి వద్ద ఉన్న డబ్బులను ఫోన్లను రికవరీ చేసుకొని రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై విశ్వజన్ తెలిపారు



# ప్రజాకవి, రచయిత అందే శ్రీ మరణం తీరని లోటు

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ -(ప్రతినిధి) :**



తెలంగాణ ప్రజా కవి రచయిత అందే శ్రీ హఠాన్మరణం తీవ్రంగా కలచి వేసిందని మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం తెలిపారు. జయ జయహౌ తెలంగాణ జననీ జయ కేతనం' తెలంగాణ జాతీయ గీతం రచించి ఎన్నో పాటలు పాడి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, ఈ సందర్భంగా తెలిపారు. ఆయన మరణించిన ఆయన పాట ఎప్పటికి బతికే ఉంటుందని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధించగలమని జిల్లా నోడల్ అధికారి, వ్యవసాయ శాస్త్రవేత్త కే.రాహుల్ అన్నారు. రైతన్నకు నేస్తం దినోత్సవం నిర్వహించారు. రైతులు వేసుకున్న అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించాలన్నారు. సోమవారం మూసాపేట గ్రామ శివారులో నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం కార్యక్రమంలో బాగంగా క్షే ఎంటీయూ-1010 రకాన్ని పరిశీలించారు. రైతులు పండించిన నాణ్యమైన విత్తనాలను ఇతర రైతులకు అంది. ఈ కార్యక్రమంతో విత్తన లభ్యతను అధికంగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మానిటరింగ్ అధికారి, శాస్త్రవేత్త నిర్మల, మండల వ్యవసాయ అధికారి నాగంకృష్ణ, శాస్త్రవేత్త అరుణ, ఏఈఓ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె నుంచి షుగర్ వరకు..

### ఈ ఆకు చేసే అద్భుతాలు తెలిస్తే అవాక్కే..

తమలపాకు పూజలకే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, నోటి దుర్వాసన తగ్గిస్తుంది. చిగుళ్లను కాపాడుతుంది. ముఖ్యంగా ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి, గుండె, కాలేయాన్ని రక్షించడానికి తోడ్పడుతుంది.

తమలపాకు మన సంస్కృతిలో ముఖ్యమైనది. ఇది కేవలం పూజలకు, శుభకార్యాలకు మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. దీనిలో ఉన్న మంచి గుణాల కారణంగా దీనిని ఔషధంగా కూడా వాడుకోవచ్చు. తమలపాకు పాన్ ఆరోగ్యానికి హానికరం అయినప్పటికీ కేవలం తమలపాకు మాత్రమే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. %ూవీజ% జర్నల్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం.. తమలపాకుల్లో అనేక రకాల బయోయాక్టివ్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయని తెలిసింది.

పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, యూజినాల్, చావిబెటాల్, సినోల్ వంటి ముఖ్యమైన నూనెలు తమలపాకులో ఉంటాయి. తక్కువ మొత్తంలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సి, కెరోటినాయిడ్లు కూడా రోగనిరోధక శక్తికి మద్దతు ఇస్తాయి.